డాక్యుమెంట్ అందజేస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్ బి ప్రవీణ్‌కుమార్

స్లాట్ బుకింగ్ విధానం ప్రారంభం

పెద్దపల్లి, మే12: పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని ఆస్తులు/ ప్లాట్స్ రిజిస్ట్రేషన్‌కు స్లాట్ బుకింగ్ విధానం ప్రవేశ పెట్టినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్ బీ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం కార్యాలయంలో స్లాట్ బుకింగ్ విధానం, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని ఆస్తులు/ ప్లాట్లను ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసేందుకు రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా, పైలెట్ ప్రాజెక్ట్ కింద 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఎంపిక చేశారని వివరించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రామగుండం, జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఎంపిక చేశారని తెలిపారు. రెండో దపాలో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాబ్ బుకింగ్ విధానం ప్రవేశ పెట్టగా, అందులో పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఒకటని వెల్లడించారు. ఈ మేరకు స్లాట్ బకింగ్ చేసుకున్న వారికి సోమవారం 10 –15 నిమిషాల వ్యవధిలో రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ పూర్తి చేసి దస్తావేజులు అందజేశామని వెల్లడించారు. ఒక రోజుకు 48 స్లాట్లు అందుబాటులో ఉంటాయన్నారు. స్లాట్ బుకింగ్ చేసుకునేందుకు registration. telangana. gov.in వెబ్ సైట్ సందర్శించాలని సూచించారు. పారదర్శకంగా సేవలు పొందవచ్చునని పేర్కొన్నారు. పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ డీ అశోక్, జూనియర్ అసిటెంట్లు పీ వేణు, రాజశేఖర్ రెడ్డి, అభిలాష్ పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలులో మరింత వేగం పెంచాలి

పెద్దపల్లిరూరల్, మే 12: వడ్ల కొనుగోలులో మరింత వేగం పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్ డీ వేణు సూచించారు. మండలంలోని పెద్దకల్వల, ములసాల గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సోమవారం పరిశీలించారు. రైతులు అమ్మకానికి తెచ్చిన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రైతుల వద్ద నుంచి రూ. 438 కోట్ల విలువైన ధాన్యం సేకరించి, రూ. 304 కోట్లు చెల్లించినట్లు వివరించారు. ప్రతి రోజు జిల్లాలో ఖచ్చితంగా 15 నుంచి 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు శీతల పానీయాలు పంపిణీ

కేక్ కట్ చేస్తున్న గంట రాములు యాదవ్

ఓదెల, మే 12: ఓదెల మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకుడు గంట రాములు యాదవ్ జన్మదిన వేడుకలను మండలంలో సోమవారం ఘనంగా జరిపారు. ఓదెల మల్లికార్జునస్వామి ఆలయంలో రాములు కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. హరిపురంలో మాజీ ఉప సర్పంచ్ గ్యారవేని నాగరాజు ఈజీఎస్ కూలీలకు కూల్‌డ్రింక్స్ పంచారు. రాములు ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేశారు. ఇక్కడ నాయకులు మద్దనవేని రవి, కాశవేని నరేశ్, మద్దెల శ్రీనివాస్, రేగుల తిరుపతి, మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్, పైడి, రమేశ్, ఓదెలు, శ్రీనివాస్, కుమారస్వామి, కుమార్, మహేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ స్థాయిలో బోధన

యైటింక్లయిన్‌కాలనీ, మే 12 : సింగరేణి సెక్టార్–3 పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన అందించనున్నట్లు ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య తెలిపారు. సోమవారం సింగరేణి పాఠశాల సీబీఎస్ సిలబస్ బోధన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. యాజమాన్యం ఉద్యోగుల పిల్లలకు సీబీఎస్ఈ విద్యాబోధన అందించాలనే లక్ష్యంతో పైలట్ ప్రాజెక్టు కింద సెక్టార్–3 పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరం నుంచి సీబీఎస్ఈ విద్యాబోధన అందించేందుకు అనుమతులు ఇచ్చిందని తెలిపారు. దీనికి అనుగుణంగా పాఠశాలలో అత్యంత ఆధునాతన కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లతోపాటు అవసరమైన మౌళిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎస్‌వోటూ జీఎం రాముడు, ఏజీఎం ఎర్రన్న, గుర్తింపు సంఘం ప్రతినిధులు వైవీ రావు, ముస్కే సమ్మయ్య, జీ. రవీందర్, డీజీఎం (ప) అనిల్ కుమార్, సివిల్ డీజీఎం ధనుంజయ్ ఉన్నారు.

లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు

పెద్దపల్లి, మే12: లైసెన్స్ సర్వేయర్లు శిక్షణకు ఈనెల 17లోగా దరఖాసు చేసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9849081489, 7032634404, 9441947339 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

కమాన్‌పూర్, మే 12: మండల కేంద్రానికి చెందిన గుర్కురం రమ్యాసుధ పెద్ద కుమార్తె వైష్ణవి బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతూ.. హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. రమ్యసుధ భర్త రెండేళ్ల క్రితం మరణించాడు. అప్పటికే వీరిద్దరికి ఇద్దరు కుమార్తెలు సంతానంగా జన్మించారు, వైష్ణవి వైద్యానికి సుమారుగా రూ, 6లక్షలు ఖర్చు అవుతుందని వైద్యుల తెలిపారు. పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న రమ్యసుధ ఆర్థిక సాయం కోసం కమాన్‌పూర్ హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ గౌడ్‌ను సంప్రదించారు. గ్రూప్ సభ్యులు తమ వంతుగా ఆర్థిక సహాయంకంగా రూ, 3, 33, 400లను సమకూర్చారు. ఈ ఆర్థిక సాయాన్ని ఎస్ఐ కొట్టె ప్రసాద్, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, హెల్పింగ్ హ్యాండ్ అధ్యక్షుడు నారగోని సతీష్ గౌడ్ బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో జబ్బార్ ఖాన్, ఇనగంటి రోహిత్‌రావు, మెడగోని విజయ్, గుర్రం లక్ష్మి మల్లు, మల్యాల విజయ్, నారగోని సరిత, గీసగోని శ్రీనివాస్, సయ్యద జాకీర్, ఎండీ యఅఫ్సర్, చెన్నూరి అభిలాష్, పొన్నం రమేష్, కోలేటి మహేష్, నల్లెల్లి ఈశ్వర్, దయ్యాల రమేష్, సంద వంశీ, ఎండీ అఫ్రోజ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ సిద్ధం చేయాలి

రామగిరి మే 12: స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పనులను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కొప్పుల వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. సోమవారం ఆర్జీ –3 లోని సెంటినరీకాలనీలో గల ఎంవీటీసీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పరిశీలించారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ జరుగుతున్న పనుల వివరాలను ఆర్జీ –3 జీఎం జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు వివరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు డైరెక్టర్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ పనులను త్వరత గతిన పూర్తి చేసి శిక్షణ తరగతులను ప్రారంభించే విధంగా తగు చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్వోటూ జీఎం సత్యనారాయణ, సివిల్ డీజీఎం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగధిపతి బి.సుదర్శనం, వీటీసీ మేనేజర్ సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి యూనిట్లు మంజూరు చేయాలి

పెద్దపల్లి, మే12: యువ వికాసం కింద అర్హులకు స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకంపై కలెక్టరేట్‌లో సోమవారం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశ య్యారు. రాజీవ్ యువ వికాసం కింద వచ్చిన దరఖాస్తుదారులు గతంలో ఏదైనా ఎన్‌పీఏ ఉందా, వారి క్రెడిట్ హిస్టరీ పరిశీలించి, అర్హుల జాబితా బ్యాంకర్ల ద్వారా సేకరించాలని సూచించారు. ఈనెల 14 వరకు ఎంపీడీవోలు మండలాల వారీగా బ్యాంకులో ఆమోదించిన అర్హుల జాబితా వివరాలను డీఆర్డీవోకు అందజేయాలని సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా డీఆర్డీవో అర్హుల జాబితా వివరాలను సంబంధిత ఎమ్మెల్యేలకు అప్పగించాలని, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదంతో తుది జాబితా తయారు చేయనున్నట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు వచ్చే నెల ఒకటో తేదీలోగా యువ

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

వికాసం యూనిట్ మంజూరు పత్రాలు జారీ చేయాలని, రాష్ట్ర అవతరణ దినోత్సవం నుంచి యూనిట్లు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీఆర్డీవో ఎం కాళిందిని, జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్, అధికారులు పాల్గొన్నారు.

ప్రజలను భాగస్వాములు చేయాలి

పట్టణ శుభ్రతలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష మున్సిపల్ అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణ, తడి, చెత్త పొడి చెత్త వేరుగా సేకరించడం వంటి పలు అంశాలపై పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇక నుంచి మంగళ, శుక్రవారాలోల మాత్రమే పొడి చెత్త సేకరించాలని, మిగిలిన రోజుల్లో తడి చెత్త సేకరించాలన్నారు. ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఒక్క రోజులోనే మార్పు సాధ్యం కాదని, నిర్విరామం గా ఆరు నెలల పాటు కృషి చేస్తే ప్రజలలో నుంచి మార్పు సాధ్యమవుతుందన్నారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, చెత్తను పూర్తి స్థాయిలో తొలగించేలా చర్య లు చేపట్టాలన్నారు. మార్కెట్, జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యే క ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వినతుల వెల్లువ

పెద్దపల్లి, మే12: పెద్దపల్లి కల్టెరేట్ మీటింగ్ హాలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణికి వినతులు వెల్లువెత్తాయి. భూ సమస్యలు పరిష్కరించాలని, కొత్త పింఛన్లు మంజూరు చేయాలని, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని, పెద్దపల్లి మున్సిపల్‌కు చెందిన క్వార్టర్లను మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకోవాలని ఇలా సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ దాసరి వేణు ప్రజలు వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లా అధికారులు నామా మాత్రంగా హాజరైయ్యారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ అర్జీలను స్వీకరిస్తూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు

యూనిక్ కార్డులు తీసుకోవాలి

జూలపల్లి, మే 12: ప్రతి రైతు యూనిక్ ఐడీ కార్డులు తప్పకుండా తీసుకోవాలని ఏవో ప్రత్యూష సూచించారు. అబ్బాపూర్, పెద్దాపూర్ గ్రామాల్లో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. భూమి ఉన్న రైతులకు ప్రభుత్వం ఆధార్ కార్డు మాదిరిగా 11 నంబర్లు కలిగిన యూనిక్ ఐడీ కార్డులు అందజేస్తుందని వెల్లడించారు. వ్యవసాయ రంగాన్ని సాంకేతికంగా అభివృద్ధి పర్చడానికి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. రైతులు తమ ఆధార్, మొబైల్ నంబర్, పట్టాదార్ పాస్ పుస్తకంతో ఏఈవోల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని విజ్ఞప్తి చేశా రు. ఏఈవోలు కిరణ్మయి, శ్రీవాణి పాల్గొన్నారు.

అంతర్గత ఉద్యోగాల భర్తీకి రాత పరీక్షలు

యైటింక్లయిన్‌కాలనీ, మే 12:ఆర్జీ–2 ఏరియాలో డంప్‌మెన్/ ట్రిప్‌మెన్ అంతర్గత ఉద్యోగాల భర్తీకి యాజమాన్యం రాత పరీక్షలు నిర్వహించింది. సోమవారం సింగరేణి సెక్టార్–3 పాఠశా లలో ఎస్‌వో టూ జీఎం ఎం రాముడు పరీక్షలను ప్రారంభించా రు. 11 డంప్‌మెన్/ట్రిప్‌మెన్ ఖాళీలకు 108 మంది దరఖాస్తు చేసుకున్నారు. 102మంది పరీక్ష రాశారు. ఉత్తీర్ణులైన వారిని ఎంపిక చేసి దశల వారీగా డంప్‌మెన్/ట్రిప్‌మెన్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఎస్‌వోటూ జీఎం తెలిపారు. డీజీ ఎం అనిల్ కుమార్, ఐఈడీ మురళీకృష్ణ పాల్గొన్నారు.

అండగా ఉంటాం

యైటింక్లయిన్‌కాలనీ, మే 12 : సింగరేణి సంస్థలో పని చేస్తున్న ట్రేడ్స్‌మెన్, మైనింగ్ స్టాఫ్‌కు అండగా ఉంటామని ఏఐటీయూసీ ఉపప్రధాన కార్యదర్శి ముస్కే సమ్మయ్య పేర్కొన్నారు. ఆర్జీ–2 ఏరియాలోని వకీలుపల్లి గనిలో సోమవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. 2018 నుంచి పెండింగ్‌లో ఉన్న మైనింగ్ స్టాఫ్ సిబ్బంది అన్‌ఫిట్ అయి సూటుబుల్ జాబ్ ఇచ్చేందుకు యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్న ఘనత తమదేన్నారు. ఈ నెల 20న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి జీ. రవిందర్, మామిడి మహేందర్, అన్నారావు, రవికుమార్, రాజు, సెగ్గం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యవసాయ కూలీ ఆత్మహత్య

రవీందర్‌రెడ్డి (ఫైల్)

పెద్దపల్లి రూరల్, మే 12: ఆర్థిక ఇబ్బందులు ఎక్కువై.. బతుకు భారమై వ్యవసాయ కూలీ ఆత్మహత్యకు యత్నించి చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన గుర్రాంపల్లిలో జరిగింది. పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్‌రావు తెలిపి న వివరాల ప్రకారం.. గుర్రాంపల్లికి చెందిన అటుకుల రవీందర్‌రెడ్డి (40) హార్వెస్టర్ యంత్రాన్ని నడుపుతూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. అయితే ఆర్థిక ఇబ్బందులు రావడంతో హార్వెస్టర్‌ను అమ్మేసి, వ్యవసాయ కూలీగా పనిచేస్తున్నాడు. అయితే ఆర్థిక భారం పెరగడంతో మద్యానికి బానిసయ్యాడు. కొద్దిరోజులుగా మనోవేదన చెందుతున్నాడు. ఈ నెల 9న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. రవీందర్‌రెడ్డి భార్య అటుకుల పద్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్‌రావు తెలిపారు.

వినతుల వెల్లువ

పెద్దపల్లి, మే12: పెద్దపల్లి కల్టెరేట్ మీటింగ్ హాలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణికి వినతులు వెల్లువెత్తాయి. భూ సమస్యలు పరిష్కరించాలని, కొత్త పింఛన్లు మంజూరు చేయాలని, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని, పెద్దపల్లి మున్సిపల్‌కు చెందిన క్వార్టర్లను మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకోవాలని ఇలా సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ దాసరి వేణు ప్రజలు వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లా అధికారులు నామా మాత్రంగా హాజరైయ్యారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ అర్జీలను స్వీకరిస్తూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు

యూనిక్ కార్డులు తీసుకోవాలి

జూలపల్లి, మే 12: ప్రతి రైతు యూనిక్ ఐడీ కార్డులు తప్పకుండా తీసుకోవాలని ఏవో ప్రత్యూష సూచించారు. అబ్బాపూర్, పెద్దాపూర్ గ్రామాల్లో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. భూమి ఉన్న రైతులకు ప్రభుత్వం ఆధార్ కార్డు మాదిరిగా 11 నంబర్లు కలిగిన యూనిక్ ఐడీ కార్డులు అందజేస్తుందని వెల్లడించారు. వ్యవసాయ రంగాన్ని సాంకేతికంగా అభివృద్ధి పర్చడానికి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. రైతులు తమ ఆధార్, మొబైల్ నంబర్, పట్టాదార్ పాస్ పుస్తకంతో ఏఈవోల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని విజ్ఞప్తి చేశా రు. ఏఈవోలు కిరణ్మయి, శ్రీవాణి పాల్గొన్నారు.

'పాలీసెట్-2025'కు ఏర్పాట్లు పూర్తి

పెద్దపల్లి రూరల్ మే12: పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పాలీసెట్–2025 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కే లక్ష్మీ నర్సయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ఆరు కేంద్రాల్లో మొత్తం జిల్లా వ్యాప్తంగా 2,488 మంది విద్యార్థులు హాజరు కానున్నారని ఆయన పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన సెంటర్లలో ఏర్పాట్లను పరిశీలించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూసుకుంటున్నామని వివరించారు. చీఫ్ సూపరింటెండెంట్లతో సమావేశమై సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్ష ఉదయం 11 నుంచి ధ్యాహ్నం 1.30 వరకు ఉంటుందని, విద్యార్థులను గంట ముందు నుంచే పరీక్ష హాలులోకి అనుమతిస్తామని పేర్కొనారు. విద్యార్థులు హాల్ టికెట్లు ,పెన్సిల్, పెన్ తో సహా పరీక్ష సెంటర్ కి గంట ముందుగానే చేరుకోవాలన్నారు. 11 గంటలకు ఒక నిమిషం ఆలస్యం అయినా పరీక్షకు అనుమతించడం జరగదని, విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సూచించారు.

సింగరేణి సీఎండీకి పురస్కారం

గోదావరిఖని, మే 12: సింగరేణి విస్తరణ ప్రణాళికలతో సంస్థ ఉన్నతికి కృషి చేస్తున్న సీఎండీ ఎన్ బలరామ్‌కు ప్రతిష్టాత్మకమైన పర్ఫామెన్స్ ఎక్స్‌లెన్స్ పురస్కారం లభించింది. ఈ మేరకు ఆదివారం మేఘాలయ రాజధాని షిల్లాంగ్‌లో జరిగిన 25వ జాతీయ స్థాయి ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో సీఎండీ కృషికి గానూ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ (ఐఐఐఈ) వారు పురస్కారాన్ని ప్రకటించారు. సీఎండీ తరపున అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, ఐఐఐఈ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు భాస్కర్ పురస్కారం స్వీకరించారు. ఈ పురస్కారాన్ని సోమవారం సింగరేణి భవన్‌లో సంస్థ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్‌డీఎం సుభానీ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ భాస్కర్ సీఎండీకి అందజేశారు. 2024–25

సింగరేణి భవన్‌లో అవార్డు స్వీకరిస్తున్న సీఎండీ

ఆర్థిక సంవత్సరంలో సీఎండీ బలరామ్ సింగరేణి బహుముఖ విస్తరణ కోసం విన్నూత్న ప్రాజెక్టులు ప్రారంభించడం, కార్మికుల సంక్షేమం కోసం కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా వసతి కల్పించడం, ఒడిశాలో నైనీ ప్రాజెక్టు ప్రారంభోత్సవం, సంప్రదాయేతర ఇంధనవనరుల రంగంలోకి సంస్థను ముందుకు తీసుకెళ్లడాన్ని పరిగణనలోకి తీసుకొని ఈ పురస్కారం అందజేసినట్లు ప్రకటించారు.

11మందికి ఏఎస్ఐలుగా ప్రమోషన్

ఫర్టిలైజర్‌సిటీ, మే 12: రామగుండం పోలీసు కమిషనరేట్ లోని వివిధ పోలీస్టేషన్లలో హెడ్‌కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తున్న 11మంది ఏఎస్ఐలుగా ప్రమోషన్ పొందారు. రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా ఉద్యోగోన్నతి పొందిన ఏఎస్ఐలకు కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం ర్యాంకు చిహ్నాలను అలకరించారు. ప్రమోషన్లు పొందిన వారిలో ఇంటెలిజెన్సీ విభాగానికి చెందిన కొంతం కృష్ణతో పాటు రామగుండం యూనిట్‌కు చెందిన కాంసాని శ్రీనివాస్, ఎస్ శ్రీనివాసరావు, కుడికందుల రవీందర్, మహ్మద్ గౌస్, టీ అంజనేయరావు, శ్రీనివాసచారి, వెంకటేశ్వరరావు, ఉందితి శ్రీనివాస్, ఉస్మాన్ అలీ, బాబ్జీ ఉన్నారు.

గంజాయి విక్రేతల అరెస్ట్

- 15కిలోల గంజాయి స్వాధీనం

అంతర్గాం, మే 12: అంతర్గాం పోలీస్టేషన్ పరిధి కుందనపల్లి ఏరియాలో సోమవారం నలుగురు గంజాయి విక్రేతలను స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 15కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు అంతర్గాం పోలీస్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రామగుండం సీఐ టీ ప్రవీణ్‌కుమార్ అరెస్ట్ వివరాలను వెల్లడించారు. బుగ్గరోడ్ ఫారెస్ట్ ఏరియా కుందనపల్లి సమీపంలో గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారంతో అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి తన సిబ్బందితో దాడి చేశారు. అనుమానాస్పదంగా కనిపించిన నలుగురిని తనిఖీ చేయగా రూ. లక్షల విలువైన 15కిలోల ఎండు గంజాయి దొరికినట్లు తెలిపారు. వారిని అదుపులోకి తీసుకోని విచారించగా మహబూబాద్, భూపాలపల్లి, కమాన్‌పూర్ మండలానికి చెందిన చిందం సాయి ప్రదీప్, జక్క యశ్వంత్, తాట శివకుమార్, జంగపల్లి కమల్‌గా గుర్తించినట్లు వివరించారు. వీరు ఒడిశాకు చెందిన అలెక్స్ అనే వ్యక్తి నుంచి రూ.60వేలకు గంజాయి కొనుగోలు చేసి స్థానికంగా కళాశాల విద్యార్థులు, కూలీలకు కిలో రూ. 50వేల చొప్పున విక్రయించేందుకు వచ్చినట్లు నిందితులు ఒప్పుకున్నట్లు సీఐ తెలిపారు. అలెక్స్ పరారీలో ఉన్నట్లు వివరించారు. నిందితులపై కేసు నమోదు చేసి గంజాయి, రెండు బైక్‌లు, నాలుగు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. గంజాయి విక్రేతలను పట్టుకున్న ఎస్ఐ వెంకటస్వామి, సిబ్బందిని సీఐ అభినందించారు.

టౌన్‌షిప్ కార్మికుల నిరసన

జ్యోతినగర్, మే 12: ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం విధులను బహిష్కరించి టౌన్‌షిప్‌లోని సివిల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడారు. రూ.1,020 ఏరియర్స్ 16నెలల నుంచి రావాల్సి ఉందన్నారు. గత 30 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు, డిపెండెంట్‌తో వచ్చిన కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తూ నలుగురు కార్మికుల విధులు నిలిపి వేశారన్నారు. ఈ నిరసనకు మద్దతుగా ఐఎఫ్‌టీయూ నాయకులు చిలుక శంకర్, పీ స్వామిలు పాల్గొని కార్మికుల పక్షాన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆందోళనతో దిగివచ్చిన ఏజీఎం ఉమేశ్‌కుమార్ సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వడంతో కార్మికులు నిరసనను విరమించారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

గోదావరిఖని, మే 12: నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు, ఇతర డిమాండ్‌లపై ఈ నెల 20న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలని సింగరేణి జేఏసీ సంఘాల నాయకులు కొరిమి రాజ్‌కుమార్, గడ్డం కృష్ణ, నాగరాజు, గోపాల్, మిర్యాల రాజిరెడ్డి, కే విశ్వనాథ్ పేర్కొన్నారు. సోమవారం ఆర్జీ–1 పరిధి జీడీకే ఓసీపీలో జరిగిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్‌కోడ్‌లుగా మార్చిందని ఆరోపించారు. దీంతో కార్మిక వర్గం అనుభవిస్తున్న అనేక హక్కుల హరించిపోతాయన్నారు. కేంద్రం దేశంలోని బొగ్గు బ్లాక్‌లను కోల్ ఇండియాకు, సింగరేణికి కేటాయించకుండా వేలం ద్వారా ప్రైవేట్‌కు ఇచ్చారని ఆరోపించారు. ఇప్పటికి దాదాపు 160కి పైగా బొగ్గు బ్లాక్‌లను ప్రవేటుకు అప్పగించారని ఆరోపించారు. సింగరేణికి వేలం లేకుండా కొత్త గనులు వస్తేనే సంస్థకు మనుగడ కొనసాగుతుందని, లేకుంటే యువ కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదన్నారు. ఈ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిర